

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 03 మార్చి 2024




## తాగేందుకు నీళ్ళు అడిగితే చంపేస్తారా?


* పంచ భూతాలకు పార్టీ రంగులు పులిమే దుర్మార్గం రాజ్యమేలుతోంది

శతఘ్ని న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తాగు నీళ్ళు పట్టుకొనేందుకు కూడా పార్టీల లెక్కలు చూసే పరిస్థితి రావడం దురదృష్టకరమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మల్లవరంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన శ్రీమతి బాణావత్ సామునిబాయిని ట్రాక్టర్ తో తొక్కించి చంపిన ఘటన కలచి వేసింది. ట్యాంకర్ దగ్గరకు తాగు నీరు పట్టుకొనేందుకు వెళ్తే ప్రతిపక్ష పార్టీవాళ్ళు పట్టుకోరాదు అని అడ్డుపడటం... ఇంట్లో నీళ్ళు లేవని ఆమె ప్రాధేయపడ్డా వినకుండా ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపడం చూస్తే రాష్ట్రంలో ఎలాంటి దుర్మార్గపు పాలన నడుస్తుందో అందరూ అర్థం చేసుకోవాలి. వైసీపీ వాళ్ళే నీళ్ళు తాగాలి... గాలి పీల్చాలి అని జీవో ఇవ్వడం ఒక్కటే మిగిలి ఉంది. పంచ భూతాలకు పార్టీ రంగులు పులిమే దుర్మార్గం రాజ్యమేలుతోంది. మల్లవరం ఘటనపై పోలీసులు నిష్పాక్షపాతంగా, అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా విచారణ చేయాలి. మూడేళ్ళ కిందట ఇదే తరహాలో పల్నాడు జిల్లాలోనే నకరికల్లు ప్రాంతంలో ఎస్టీ మహిళను వైసీపీ నాయకుడు ట్రాక్టర్ తో తొక్కించి చంపేశారు. ఈ పాలకుడు మాట్లాడితే నా ఎస్టీలు... నా ఎస్సీలు... అంటాడు. ఎస్సీలను చంపి డోర్ డెలివరీ చేస్తూ, ఎస్టీ మహిళలను ట్రాక్టర్లతో తొక్కించేస్తూ హత్యాకాండ సాగించేవాళ్ళను వెనకేసుకొచ్చే వ్యక్తికి నా ఎస్టీ, నా ఎస్సీ అనే అర్హత ఉందా? అని జనసేనాని ప్రశ్నించారు.

## దాసరి కిరణ్ తో జె.ఎస్.పి గ్లోబల్ టీం జూమ్ సమావేశం

శతఘ్ని న్యూస్: టివి డిబేట్లలో ప్రత్యర్థులకు తనదైన శైలిలో సమాధానం చెప్తూ, ఎందరో జనసేన నాయకులకు మరియు జనసైనికులకు ప్రేరణనిచ్చే జనసేన పార్టీ అధికార ప్రతినిధి దాసరి కిరణ్ తో జె.ఎస్.పి గ్లోబల్ టీం(ప్రపంచ ఎన్నారై కలయిక) శనివారం జె.ఎస్.పి గ్లోబల్ టీం ఫౌండర్ సురేష్ వరికూటి అండ్ టీం అధ్వర్యంలో జూమ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా 24 అసెంబ్లీ జనసేన సీట్ల గురించి ఎన్నారై జనసైనికులు మరియు వీరమహిళలు వారి వారి భావాలను పంచుకోవడం జరిగింది. దాసరి కిరణ్ చాలా చక్కగా మోటివేట్ చేస్తూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 నుండి క్రియాశీలకంగా పార్టీ కోసం పనిచేస్తున్నానని వారి పాప భవిష్యత్తు కోసం మరియు రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన పార్టీ కోసం పనిచేస్తున్నానని చెప్పడం జరిగింది. అదేవిధంగా వైసిపి అమలు చేద్దామనుకుంటున్న ల్యాండ్ టైటిల్ ఆక్ట్ గురించి వివరించడం జరిగింది. అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయమే పొత్తు అని, పొత్తులో భాగంగా జనసేన 24 సీట్లను తీసుకుందని, అందరూ కష్టపడి పనిచేసి అసెంబ్లీకి జనసేనను 100% గెలిపిచి పంపించాలని చెప్పడం జరిగింది. జనముద్ర ద్వారా జనసేన పార్టీకి సేవ చేసే అనేకమంది సైనికులను తయారు చేయాలని, అందరు సమిష్టిగా కృషి చేసి జనసేన-టిడిపి గెలుపు సాధించాలని ఆకాంక్షించారు. జనసేనకు ఎన్నో విధాలుగా సేవలందిస్తున్న ఎన్నారైలను కొనియాడడం జరిగింది. ఎన్నారైలకు రానున్న ఎన్నికలలో ఏ విధంగా పని చేయాలి అని పలు అంశాలను వివరించడం జరిగింది. ఎన్నారైల నుండి కూడా గళాన్ని వినిపించేలా పనిచేయాలని దానికి అందరూ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. 3 గంటల పైన జరిగిన ఈ సమావేశంలో గ్లోబల్ గా ఉన్న 28 దేశాల నుండి 60కి పైగా ఎన్నారై జనసైనికులు మరియు వీరమహిళలు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.




## శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరికలు





శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల: భోగాపురం మండలంలోని చిన రావాడ పంచాయతీకి చెందిన 50 కుటుంబాలు, వైసీపీ పాలనకి విసుగు చెంది జనసేన పార్టీలో శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జాయిన్ అయ్యారు. చినరావాడకి చెందిన ప్రాంతవాసులు మాట్లాడుతూ తమకు గత 20 ఏళ్ల నుండి కనీసం రోడ్డు సదుపాయం లేదని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన తమకి ఓట్ల కోసం హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత కనబడకుండా వెళ్లేవారే అని, ఆ మాటలు నమ్మే 2019లో పడుకున్నా అప్పలనాయుడు కి ఓట్లు వేసి గెలిపించామని, కానీ తమకి ఇప్పటివరకు చేసింది ఏమీ లేదని వెల్లడించారు. లోకం మాధవి గారి సేవ, ప్రజల మీద ఆవిడకి ఉన్న ప్రేమను తమ ప్రాంతానికి మంచి చేస్తారని నమ్మకంతో జనసేన పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని ఆ ప్రజలు తెలియజేశారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 03 మార్చి 2024




# విజయోత్సవ సభను తలపించిన రాజానగరం జనసేన – టిడిపి ఉమ్మడి ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో జివికె కన్వెన్షన్ హాల్లో రాజానగరం నియోజకవర్గ జనసేన – తెలుగుదేశం పార్టీల మొదటి ఉమ్మడి ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీతానగరం మండల నాయకులు నియోజకవర్గం జనసేన–తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిని గజమాలతో సత్కరించారు. రానున్న ఎన్నికలలో రాజానగరం నియోజకవర్గంలో జనసేన–తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అత్యంత మెజారిటీతో గెలిపించుకుందామని బొడ్డు వెంకటరమణ చౌదరి తెలియజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ఉండాలంటే ఈ అరాచక వైసిపి ప్రభుత్వం పోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ అవినీతి వైసీపీకి ఓటేసిన పాపానికి ఇప్పుడు కుమిలిపోతున్నారు, రాష్ట్ర భవిష్యత్తు కోసమే పవన్ కళ్యాణ్, చంద్రబాబు సరైన సమయంలో పొత్తు పెట్టుకున్నారు, రాజానగరం నియోజకవర్గంలో అవినీతి, అరాచక, దుర్మార్గపు పాలన చేస్తూ కోట్లాది రూపాయలు అక్రమార్జనతో, అధికారం మదంతో ఉన్న వైసీపీ నాయకులను తరిమికొట్టి రాజానగరం నియోజకవర్గ సంపదను రక్షించుకుందాం, అన్ని కులాల మతాల వర్గాల ప్రజలకు సుపరిపాలనతొ సమన్యాయం చేద్దాం, ఎన్నికల సమయం తక్కువ ఉన్నందున అందరూ మరింతగా కసిగా, కష్టపడాలని ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి బత్తుల – బొడ్డు పిలుపునివ్వడం జరిగింది. రాజానగరం నియోజకవర్గం, సీతానగరం మండలం, సీతానగరం గ్రామంలో జివికె కన్వెన్షన్ హాల్లో జరిగిన రాజానగరం నియోజకవర్గ జనసేన – తెలుగుదేశం పార్టీల మొదటి ఉమ్మడి ఆత్మీయ సమావేశానికి నియోజకవర్గ నలుమూలల నుండి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు భారీగా తరలి రావడంతో శ్రేణుల కేరింతల నడుమ అత్యంత వైభవంగా జరిగింది.












SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 03 మార్చి 2024




## కాపు కులం అభివృద్ధి కోసం మీరు పాటుపడే వారైతే జనసేనానికి మీరు బాసటగా నిలబడాలి

శతఘ్ని న్యూస్: విశాఖ, చేగొండి హరిరామ జోగయ్య ఈ రాష్ట్రంలో ఎంపీగా ఉన్న వ్యక్తి. ఈ రాష్ట్రం పట్ల రాష్ట్ర ప్రజల పట్ల మంచి కోరుకోవాలి కానీ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు, రాష్ట్ర ప్రజలు పడుతున్న కష్టాలు చూసి కూడా వైసిపికి కొమ్ము కాయడం, ఇన్ని రోజులు ఆయన మాట్లాడిన మాటలకు, ఆయన రాసిన లేఖలకు వారి కుమారుడు వెళ్లి వైసిపి కండువా కప్పుకోవడంతో మొత్తం తేట తెల్లమైంది. ఇన్ని రోజులు ఈ పొత్తు కోసం వ్యతిరేకంగా మాట్లాడిన వ్యక్తుల్లో మొదటి వారే హరిరామ జోగయ్య. అయ్యా మీరు పెద్దవారు, గౌరవనీయులు, రాష్ట్ర ప్రజలకు రాజకీయ నేతలకు మంచి మార్గాన్ని చూపించాల్సిన మీరే ఈ విధంగా రాష్ట్ర ప్రజలకు విఘాతం కలిగేలా ప్రవర్తించడం బాధాకరం. మీరు ఇప్పుడు మౌనంగా ఉంటే వైసిపి చేసే ప్రతి అరాచకాన్ని మీరు మద్దతు ఇచ్చినట్టే రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంటే అది మంచిది కాదు అని చెప్పాల్సింది పోయి మీరు మద్దతు ఇచ్చినట్టే రాష్ట్రంలో జరుగుతున్న శాండ్ ల్యాండ్ వైన్ మాఫియాకి మీరు మదతు ఇచ్చినట్టే. నిజంగా కాపు కులం అభివృద్ధి కోసం మీరు పాటుపడే వారైతే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు మీరు బాసటగా నిలబడాలి. అంతేగాని ఈ విధంగా మా అధినాయకుడుని విమర్శించడం. రాజకీయ దురుద్దేశంతో ప్రవర్తించడం మీలాంటి విజ్ఞులకు సమంజసం కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మీ అమూల్య సలహాలు సూచనలు సమాజ అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో సోమశేఖర్, చైతన్య, భార్గవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.




## జనసేన కావలి టౌన్ మున్సిపల్ వార్డ్ ప్రెసిడెంట్ల ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: జనసేన పార్టీ కావలి టౌన్ మున్సిపల్ వార్డ్ ప్రెసిడెంట్ లతో కావలి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇంచార్జీ అళహరి సుధాకర్ ఆధ్వర్యములో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో టౌన్ అధ్యక్షుడు పోబ్బా సాయి, అధికార ప్రతినిధి రుషికేశ్, కో ఆర్డినేటర్ సుధీర్ వార్డ్ అధ్యక్షులకు దిశానిర్దేశం చెయ్యడము జరిగింది. వార్డ్ అధ్యక్షులు కూడా మాట్లాడుతూ వారి వారి వార్డులలో ఎలా పనిచేస్తుంది వివరించారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్స్ లో కావలి మునిసిపల్ వార్డ్ అధ్యక్షుల పాత్ర ఎంతో కీలకమైనది అని, టీడీపి వార్డ్ ఇంచార్జీలు జనసేన వార్డ్ ప్రెసిడెంట్ లతో కలిసి వెళ్ళే విధంగా కార్యాచరణ టీడీపీ-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి గారితో కలిసి కార్యాచరణ రూపొందించి మీకు తెలియ పరుస్తాము అని. జనసేన పార్టీ టీడీపీ పక్కన నడుస్తుంది కానీ వెనక నడవదని మీకు అవమానము జరిగితే, నాకు జరిగినట్లు, నాకు జరిగితే పవన్ కళ్యాణ్ గారికి అవమానము జరిగినట్లు, కాబట్టి ప్రతీ ఒక్కరూ హుందాగా వ్యవహరించి ప్రతీ ఒక్కరూ జనసేన పార్టీ కోసమే పనిచేస్తున్నామని పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని కోరారు. అలానే మీ మీ పోలింగ్ బూతులతో బూతు ఇంచార్జీ లకు మీరు దిశానిర్దేశం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమములో టౌన్ ఉపాధ్యక్షులు నాగార్జున, గాదెఒశెట్టి రవి, తోట శరణ్, ఆలా శ్రీనాథ, మస్తాన్, మురళి, కృష్ణయ్య, జానీ, నాని తదితర నాయకులు పాల్గొన్నారు.

## భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉరవకొండ: బెలుగుప్ప మండలం, గుండ్లపల్లి గ్రామంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి పయ్యావుల కేశవ్ కుమారుడు పయ్యావుల విక్రమసింహా హాజరయ్యారు. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి జనసేన పార్టీ మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ మండల అధ్యక్షులు కాశంశెట్టి సుధీర్, జనసైనికులు ప్రకాష్, చెన్నకేశవ ఆచారి, ప్రహ్లాద, రావినాయక్ పాల్గొన్నారు.

## డి.యస్.పి ఉమా మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వినుత కోటా



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి డి.యస్.పి. గా నూతనంగా నియమితులైన ఉమా మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా. ఎస్.డి.పి.ఓ పరిధిలో ఉన్న జనసేన పార్టీ కార్యకర్తలపైన పోలీసులు బలవంతపు బైండ్ ఓవర్ కేసులు, రౌడీ షీటర్ కేసులు నమోదు చేస్తామని బయబ్రాంతులకి గురి చేస్తున్నారని తెలియడంతో డి.యస్.పిని కలిసి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి బలవంతపు తప్పుడు కేసులు నమోదు చేస్తామని కార్యకర్తలను ఇబ్బంది పెట్టడం సరికాదని, ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం నియోజకవర్గంలో జనసేన పార్టీ చేసే కార్యక్రమాలకు నిష్పక్షపాతంగా సహకరించాలని కోరడం జరిగింది.

## ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం 46వ వారం




శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తితో, జిల్లా జనసేన అధ్యక్షులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభోత్సవం చేయబడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి మరియు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు జనసేన నాయకులు పిఠాపురం నియోజకవర్గము వారు ఏర్పాటుచేస్తున్న శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం నందు ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకుఅన్నపానీయసదుపాయమును కల్పించుచున్నారు. 46వ వారం కూడా శనివారం రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ హాస్పటల్ కి వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 830 మందికి అన్నపానీయం సదుపాయమును కల్పించారు. వడ్డన కార్యక్రమంలో స్వచ్ఛందంగా పిఠాపురం నగరజనసేన నాయకులు అల్లం కిషోర్, చేబ్రోలు గ్రామ జనసేన నాయకులు సఖినాల లచ్చబాబు, దుర్గాడ గ్రామానికి చెందిన జ్యోతుల సీతరాంబాబు, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, విప్పర్తి కృపాకర్ తదితరులు ఆహారపానీయ వడ్డనలో తమ సేవలను అందిస్తున్నా శ్రీమతి డోక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రమునకు శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్ లకు ప్రత్యేకమైన సేవలు అందిస్తున్నారని మరియు సాయిప్రియ సేవాసమితి కార్యక్రమానికి సేవలందిస్తున్నారని వారిని ప్రత్యేకంగా జ్యోతుల శ్రీనివాసు చరవాణిలో అభినందించారు.

## పవన్ కళ్యాణ్ ఏం చెప్తే అది చేయడానికి సిద్ధం

శతఘ్ని న్యూస్: నెల్లూరు, ఎన్నో అవమానాలు ఎదుర్కొని సమాజసేయస్సును కాంక్షించి ముందుకు నడుస్తున్న పవన్ కళ్యాణ్ వెనుక నడవడానికి మేమంతా సిద్ధం అంటూ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో సుబేదారు పేట నందు వారి కార్యాలయంలో జనసేన పార్టీలో చేరిన సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ టీం కోటయ్య టీం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈరోజు సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ నుంచి కోటయ్య వారి టీం జనసేన పార్టీలో చేరడం సంతోష దాయకం. ఎవరికోసమైతే పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారు. ఆ యువతంతా కూడా ఆయన వెన్నంటే నడవడానికి సిద్దంగా ఉంది. క్షుణ్ణంగా ఆలోచించి తీసుకున్న వారిని నిర్ణయానికి కట్టుబడి ఉన్నారు. బీరు, బిర్యానీ డబ్బుకి లొంగకుండా పార్టీలో కష్టపడి పని చేయడానికి వస్తున్న యువతకి మంచి నిర్దేశం చేసి పవన్ కళ్యాణ్ ఆశయాలు ఆచరణలో పెడతామని తెలిపారు.




SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 మార్చి 2024




## జోగయ్యపుత్ర ఎంత ప్యాకేజీ తో వైసీపీలోకి వెళ్ళావ్



శతఘ్ని న్యూస్: తిరుపతి: మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం స్థాపించిన ఆనాటి కాపులు వేరని.. నేటి కాపులు రాజకీయంగా బాగా ఎదిగారని, గత చరిత్రలో కాపు నేతగా సీఎం స్థాయిని పొందగలిగే ప్రజాభిమానంతో పాటు తన సొంత కష్టార్జితాన్ని ఖర్చు పెడుతూ.. ప్రజాసేవ చేయడంలో ఆంధ్ర ప్రదేశ్ లోనే నెంబర్ వన్ స్థానంలో ఉంటూ అవినీతి, దుర్మార్గం, దోపిడి, దుష్ట రాజకీయాలను ప్రశ్నిస్తూ, అడ్డుకుంటూ.. తెలుగు ప్రజలను కాపాడుకునే దిశగా, రాష్ట్రాన్ని నాశనం చేస్తున్న వైసీపీని గద్దె దింపే ప్రయత్నంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుని, రాజకీయాన్ని రాజకీయంతోనే మట్టు పెట్టాలనే దిశగా పయనిస్తున్న మా అధినేత పవన్ కళ్యాణ్ ను అర్థం చేసుకోకుండా, ఆయనను కించపరిచే విధంగా, అడ్డుకునే కాపు నేతల కుట్రలకు బలైపోకుండా, వైసిపి అంతం జనసేన పంతం అనే నినాదంతో పయనిస్తున్న పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేసే చూస్తూ ఊరుకోబోమని, కాపునేతల లేఖలన్ని మడిచి వాళ్లే పెట్టుకోవాలని విమర్శిస్తూ.. జనసేనపార్టీ నేత కిరణ్ రాయల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ముందు కొండా రాజమోహన్, హిమవంత్, గుట్టా నాగరాజు, హేమంత్, వంశీ, ఆది పురుషోత్తం లతో కలిసి కిరణ్ మాట్లాడుతూ.. ముద్రగడ పద్మనాభం తో పాటు లేఖల వీరుడిగా కాపుల బాగు కోరే ముసుగులో వైసీపీకి పనిచేసే హరి రామ జోగయ్య మాటల్ని అలాగే వైసీపీలో చేరిన జోగయ్య కుమారుడు వైఖరిని ఖండిస్తూ కిరణ్ నిప్పులు చెరిగారు. వైసీపీలో చేరిన కన్న కొడుకును అదుపులో పెట్టుకోలేని జోగయ్యకు తమ జనసేననానికి లేఖల ద్వారా సలహాలు ఇచ్చే అర్హత కోల్పోయారని దుయ్యబట్టారు. మహాయుద్ధంలో వైకాపాపై గెలుపే ధ్యేయంగా దూసుకెళుతున్న తమ పవన్ వెనుక నడిచే కాపులే అసలైన, నిజమైన కాపులంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంక్షేమ సేన జిల్లా నాయకులు, జనశ్రేణులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఆందోళనకు జనసేన మద్దతు




శతఘ్ని న్యూస్: కాకినాడ సిటి: చమురు కంపెనీల ఆంక్షల కారణంగా స్థానిక మత్స్యకారుల వేటలో జరుగుతున్న నష్టానికి చమురు కంపెనీలు ఇస్తున్న నష్టపరిహారంలో జరుగుతున్న విషయాలపై చేస్తున్న ఆందోళనా శిబిరాన్ని ముత్తా శశిధర్ సందర్శించి తనమద్దతుని ప్రకటించారు. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ ఈసమస్య గత పదిహేను సంవత్సరాలగా నలుగుతోందనీ అలాగే మోసపోతున్నామన్నారు. ఈ ప్రాంతంలో చమురు కనుగొన్న 2009 సంవత్సరం నుండీ తదనంతరం జరిగిన పరిణామాల్లో ఇక్కడున్న మత్స్యకారులకి అన్యాయం జరిగిందన్నారు. ఇది ప్రభుత్వం ద్వారా ఉత్పన్నమైన సమస్యగానీ, ప్రభుత్వంపై భారం పడే సమస్య అంతకన్నా కాదనీ, ఒక ప్రభుత్వ సంస్థ మరొక ప్రయివేటు సంస్థ వ్యాపారం చేసుకుంటూ వాళ్ళ సి.ఎస్. ఆర్ నిధులలోని ఇచ్చే డబ్బుతప్ప మరేదీ కాదన్నారు దీనివల్ల ప్రభుత్వం మీద భారం పడే సంఘటన అసలేకాదన్నారు. కానీ ఈ ప్రభుత్వంలో ఉన్న ప్రజాప్రతినిధులు కానీ నాయకులుకానీ ఎందుకు వీటిపై మాట్లాడరని సూటిగా ప్రశ్నించారు. ఈ కంపెనీ వాళ్ళు వాళ్ళ సి.ఎస్.ఆర్ నిధులనుండీ ఏవో కొద్దిమొత్తంలో కేటాయించి వేలాదిమంది మత్స్యకారులని నష్టపరుస్తున్నారన్నరు. మనం ఈరోజు ఏటిమొగలో చూస్తే వేటకు వెళ్ళలేని స్థితిలో మత్స్యకరులు ఉన్నారనీ, దుమ్ములపేటలో చూస్తే స్థానిక మత్స్యకారులు కులవృత్తిని వదలి పెయింటింగ్ వృత్తికి కొందరు, ఆటో డ్రైవర్లుగా కొంతమంది మారి జీవనం భారంగా సాగిస్తున్నారన్నారు. దీనికి ప్రాథమిక కారణం పడవలపై వేటకి వెళ్ళలేని పరిస్థితి, వెళ్ళినా రిగ్గుల దరిదాపులలోకి కూడా వెళ్ళనీయకుండా చేయడం, వారి వలలను కోసేయడం లాంటి చర్యలతో నష్టపరుస్తునారు మళ్ళీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. దీనిని పూర్తిగా జనసేనపార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈసమస్యని పరిష్కరించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వొత్తిడి తీసుకురావలనీ అందుకు చిత్తశుద్ధి ఉండాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా పరిసర ప్రాంత మత్స్యకారులకు న్యాయంకై పోరాడవలసిన బాధ్యత ప్రతివొక్కరిపై ఉందనీ ఇది వాల్లు చేయలేదనీ కానీ జనసేనపార్టీ వీరికి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటించారు. పవన్ కళ్యాణ్ గారిని గత కొన్ని నెలలు క్రితం ఆయన పర్యటనలో ఏటిమొగలోకి తాను తీసుకువచ్చిన విషయాన్ని ఈసందర్భంగా ముత్తా శశిధర్ గుర్తుచేసారు. గత పదిహేను సంవత్సరాలుగా ఏరాజకీయ పార్టీ అధ్యక్షుడూ పర్యటించలేదు అనీ కానీ తాను తీసుకువచ్చానన్నారు. ఆసందర్భంలో పవన్ కళ్యాణ్ గారికి స్థానిక మత్స్యకారులు పరిస్థితులు వివరించారనీ, మొన్న డిసెంబరులో కూడా విషయాన్ని ఆయనకి చెప్పరనీ 25 మంది ఎం.పిలు, 151 మంది ఎం.ఎల్.ఏలు ఉన్న అధికారపార్టీకూడా నిర్లక్ష్యం చేసిందనీ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ గత పదిరోజుల క్రితం లేని ప్రేమ ఒలకబోస్తూ మీ పోరాటానికి మద్దతు ప్రకటించడం కేవలం మొసలి కన్నీరు మాత్రమే అనీ, లేదంటే మూడు నెలలక్రితం మీరంతా ధర్నా చేసి కలక్టరు గారికి వినతిపత్రం ఇచ్చినప్పుడు ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. దీనిని రాజకీయాలకు అతీతంగా చూసి పోరాటం చేయాలనీ, అందుకు జనసేనపార్టీ ముందుంటుందని తెలియచేసారు. కాకినాడలోనే అత్యధికంగా మత్స్యకారులు నీష్టపోయారనీ వీరితోపాతూ పరిసర ప్రాంత మత్స్యకారులు కూడా నష్టపోయారనీ, వీరందరికీ న్యాయం జరగాలని అందుకు జనసేనపార్టీ పూర్తి మద్దతు తెలియచేస్తొనదన్నరు. అవసరమైతే స్పందనలో అందరమూ వందలాదిగా ఫిర్యాదులు చేద్దామనీ ఎం.పిలపై వొత్తిడి తెద్దామనీ పోరాడి సాధించుకుందామని పిలుపునిచ్చారు. పోరాడి గతంలో పోయినదానిని కూడా సాధించుకుందామని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు కాటాడి సత్యన్నారాయణ, కామాడి సుబ్బారావు, కొల్లు ప్రసాద్, పట్టా ఆదినారాయణ, కరి బూరయ్య, కాటాడి మల్లికార్జునరావు, ఓలేటి నూకరాజు, పాలెపు నూకరాజు, వరిపల్లి బలరాం, కటాడి ఆదినారాయణ, కర్రి సువర్ణరాజు, సిటి ఆర్గనైజింగ్ శెక్రటరీ మడ్డు విజయ్ కుమార్, మోసా ఏసేబు, బర్రే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి 50 వ స్వర్ణోత్సవ వేడుకలలో పాల్గొన్న పితాని

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం సి.హెచ్ గున్నేపల్లి గ్రామంలో వేంచేసినటువంటి శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారి 50 వ స్వర్ణోత్సవ వేడుకలలో రాష్ట్ర జనసేనపార్టీ పిఎసి సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్కంశెట్టి బాలకృష్ణ (పండు), సానబోయిన మల్లికార్జునరావు, కడలి వెంకటేశ్వరరావు (కొండ), గాలిదేవర బుల్లి, సానబోయిన వీరభద్రరావు, గుద్దటి విజయ్, పెమ్మిరెడ్డి సత్యనారాయణ, చిట్టూరి దొరబాబు, మట్టపర్తి బుజ్జి, పితాని రాజు మరియు సత్తమ్మ తల్లి అమ్మవారి ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.





SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




ఆదివారం, 03 మార్చి 2024

## రాజమండ్రి జనసేన-టీడీపీ పార్టీలో భారీగా చేరికలు



శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం, స్థానిక 47వ డివిజన్లో జనసేన పార్టీ సిటీ కార్యదర్శి అల్లాటి రాజు మరియు టిడిపి నాయకులు దాసరి చిన్ని ఆధ్వర్యంలో వందలాది మంది స్థానికులు జనసేన పార్టీ రాజమండ్రి నగర ఇన్చార్జ్ అత్తి (అనుశ్రీ) సత్యనారాయణ మరియు జనసేన-టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ మరియు సమక్షంలో జనసేన టిడిపిలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అత్తి సత్యనారాయణ ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనతో విసిగి చెందిన ప్రజలు సుస్థిరమైన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. అడుగడుగునా అక్రమాలు దౌర్జన్యాలతో పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక మద్యం మత్తులో అనేకమంది పెడదారి పట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో గొప్పలు చెబుతూ పన్నుల రూపంలో వైసిపి ప్రభుత్వం రెట్టింపు వసూలు చేస్తూ మధ్య తరగతి ప్రజల వెన్ను విరిచారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఇరువురి నాయకులు రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు కలసి పోటీ చేయడం చారిత్రక నిర్ణయం అన్నారు. మరో 40 రోజుల్లో ప్రజలకు మేలు చేసే టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నగర కమిటీ సభ్యులు నగర జనసేన నాయకులు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశం




శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి & విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తూర్పు నియోజకవర్గ డివిజన్ అధ్యక్షుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన-తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు, నగర కమిటీ సభ్యులు, ధార్మిక కమిటీ సభ్యులు, వీర మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మార్కాపురంలో ఇంటింటికి జనసేన

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం నియోజకవర్గం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు ఇంటింటికి జనసేన కార్యక్రమంలో మార్కాపురం పట్టణం నందు వడ్డే బజార్ లైన్లో, అలాగే ఎస్టేట్ నందు పర్యటించి జనసేన మరియు టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని అలాగే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ కార్యచరణ గురించి ప్రజలకు వివరించిన మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి నూనె సురేష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, యోగయ్య, వరికుంట్ల సుబ్బారావు, సిహెచ్ శ్రీకాంత్, బి సాయిరాం సింగ్, మహేంద్ర, నారాయణ, దుగ్గి అంజి, లోకేష్, తన్నీరు ప్రసాద్, చిన్న, ప్రసాద్ జనసేన కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్




శతఘ్ని న్యూస్: రాజోలు: దాతలు లేని కారణంగా జనసేన పార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు నామన నాగభూషణం సోంతఖర్చులతో ట్రాక్టర్ డీజల్ మరియు డ్రైవర్ జీతం ధన సహాయంతో జనసేన పార్టీ చిరుపవన్ సేవాసమితి ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా శనివారం సఖీనేటిపల్లి స్టీమర్ రేవు ప్రాంత ప్రజలకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్న వారికి జనసేన పార్టీ ఆద్వర్యంలో ఉచిత త్రాగునీరు సరఫరా చేయడం జరిగింది.

## హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్ 5వ రోజు

శతఘ్ని న్యూస్: చంద్రగిరి: ఒక్క అవకాశం జనసేన, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్తి నాని అన్న కోసం ఐదవ రోజు మొగరాల, ఊట్లవారిపల్లి నందు నిర్వహించి ఇపుడున్న ఈ వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా ముస్లిం సోదరులను మోసం చేస్తోంది అనేది వివరించి జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, చంద్రబాబు గారి విజన్ మన రాష్టనికి ఎంత అవసరమో, మరి ముఖ్యంగా మన చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థి మన పులివర్తి నాని గారు గెలుపు ముస్లిం సోదరులకు ఎంత అవసరము, ప్రజల అండ దండలతో నాని గారు చంద్రగిరి నియోజకవర్గంలో గెలిస్తే ముస్లింలకు జరిగే మేలు వివరించి ముందుకు సాగడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన – టీడీపీ నాయకులు పాల్గొన్నారు.





## మల్లవల్లి రైతులతో సమావేశమైన మరీదు శివరామకృష్ణ



శతఘ్ని న్యూస్: నూజివీడు టౌన్: మల్లవల్లి రైతులు భూములు కోల్పోయి 2016 నుండి నష్టపరిహారం రాని రైతులు సమస్యలు ను జనసేన – టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథితో శనివారం సమావేశం అయ్యి బాధిత రైతులు ప్రభుత్వం చేసిన అన్యాయం ను బాధలు ను తెలియపరచడం మరియు సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న కొలుసు పార్థసారథి గారు వెంటనే జిల్లా కలెక్టర్ కు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు రెవెన్యూ అధికారులు తో మాట్లాడి న్యాయం చేయాలని కోరారు. అలా జరగని పక్షంలో రైతులు తరుపున ముందు ఉండి నేనే పోరాటం చేస్తానని హెచ్చరించారు. రైతులు మాట్లాడుతూ జనసేన పార్టీ మాకు ఎంతో అండగా ఉందని మరీదు శివరామకృష్ణ మండుటెండలో 3 రోజులు మా తరుపున దీక్ష చేశారు ఆయన లేపోతే ఈ పోరాటం బయటకు వచ్చేది కాదని, జైల్లో పెడితే శివరామకృష్ణ గారు ఎంతో చేశారు అని, పవన్ కళ్యాణ్ గారి వద్దకి తీసుకువెళ్లి ఆయన స్వయంగా మా వద్దకి వచ్చేలా చేసి, మాకు అండగా నిలబడ్డారు అని రైతులు పార్థసారధి గారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు శివరామకృష్ణ నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము టౌన్ నాయకులు ముమ్మలనేని సునీల్ కుమార్ నూజివీడు మండల సెక్రటరీ కోటి మరియు నియోజకవర్గ వీరమహిళ రంగు ధనలక్ష్మి, కొన్నంగుంట. వేణు, కొన్నంగుంట లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 03 మార్చి 2024




# ఊహకందని వ్యూహం – అదే జనసేనాని రాజకీయ మంత్రం



శతఘ్ని న్యూస్: తిరుపతి: జనసేనాని పవన్ కళ్యాణ్ తీసుకునే నిర్ణయాలను ప్రశ్నించే అర్హత ఎవరికీ లేదని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఆయన చారిత్రక నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఊహకందని వ్యూహాలతో సరికొత్త రాజకీయ మంత్రాన్ని వచ్చే ఎన్నికల్లో ప్రయోగించబోతున్నారన్నారు. కానీ కొంత మంది వ్యక్తులు, నాయకులు జనసేనాని నిర్ణయాన్ని తప్పుబట్టడం బాధాకరమన్నారు. ఆయన తీసుకునే నిర్ణయాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పార్టీ పెట్టి సొంత డబ్బుతో ఎన్నో కార్యక్రమాలు చేసిన మంచి వ్యక్తిత్వం ఉన్న నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పట్టించుకోని వారంతా ఇప్పుడు అవాకులు చెవాకులు పేలితే వారికి సరైన బుద్ధి చెబుతామన్నారు. రబ్బరు చెప్పులు వేసుకున్న వారిని రాజకీయ నాయకులను చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు. తాడేపల్లిగూడెం సభలో ఓ పక్క అధికారాన్ని అనుభవించిన టిడిపి నేతలు కూర్చుంటే... వారితో సమానంగా రబ్బరు చెప్పులు వేసుకున్న నాయకులను పవన్ కళ్యాణ్ వేదికపై కూర్చోబెట్టారన్నారు. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా నిజమైన జనసైనికుడు తప్పుబట్టరన్నారు. వైసిపితో రహస్య ఒప్పందం చేసుకొని జనసేనాని రాజకీయ చరిష్మా తగ్గించాలని కొందరు కుట్రలు పన్నుతున్నారన్నారు. అధికారమే కావాలనుకుంటే పవన్ కళ్యాణ్ ఎప్పుడో అధికారంలోకి వచ్చేవారని తెలిపారు. కానీ రాష్ట్రం బాగుండాలని, రాష్ట్ర ప్రజలు బాగుండాలని కోరుకున్నారు కాబట్టే చారిత్రక నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇకపై జనసేనానిపై విమర్శలు చేసే వారు నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన ఆ పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

## నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: చిలకలూరిపేట నియోజకవర్గంలో వేలాది కోట్ల రూపాయాల అభివృద్ధి జరిగిందని, ఈ అభివృద్ధిని చూసే ఓట్లు వేయాలని ఊదర గొడుతున్న అధికార పార్టీ నాయకులు ...జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ సవాలు విసిరారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం ఎన్నడూ లేని విధంగా ఐదేళ్ల కాలంలో తీవ్ర దోపిడికి గురైందని ఆరోపించారు. అధికారపార్టీ నాయకులు సహజవనరురులను అందిన కాడికి దోచుకున్నారని విమర్శించారు. ప్రతి పనిలో అవినీతి పెరిగి పోయిందని, కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు పనులు మానేసిన వెళ్లి పోయారని గుర్తు చేశారు. చేసిన పనులకు బిల్లులు రాక అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ఆరునెలల ముందే కాడి వదిలేసి, చిలకలూరిపేట ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి విడదల రజిని చిలకలూరిపేట ప్రజలను వదలి గుంటూరుకు వెళ్లి పోయారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఎన్నికల అనంతరం వాటిని అమలు చేయలేక చతికిల పడ్డారని ఎద్దేవా చేశారు.

మద్యపాన నిషేదం ఏది?

మద్య పాన నిషేదం అమలు చేసే తిరిగి ఓట్లు అడుగుతామన్న వైసీపీ నేతలు తిరిగి ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడగటానికి వస్తున్నారని మండిపడ్డారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో మద్యం దుకాణాలన్ని అధికార పార్టీకి చెందిన వారే స్వాధీనం చేసుకొని, వాటి మనుగడ కోసం ప్రభుత్వానికి అదాయం వచ్చే మద్యం దుకాణాలను సైతం ఊరిబయటకు తరమివేశారని ఆరోపించారు. మద్యం, రేషన్, గ్రావెల్ మాఫియాలు నియోజకవర్గంలో విజృబించి ప్రజా కంటకులుగా మారారని, శాంతి భద్రతలకు తీవ్ర విఘాతం కలిగిస్తున్నా అధికారులు సైతం పట్టించుకోలేదన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలి విషజ్వరాలు, డెంగీ లక్షణాల జ్వరాలతో ప్రజలు అలమటిస్తున్నారని, అధికారులు అలసత్యం వీడి ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. గ్రామాల్లోనూ, పట్టణంలోనూ పారిశుధ్యం అడుగంటిందని ఆరోపించారు. పట్టణంలో దోమలు వ్యాప్తి చెందుతున్నా కనీసం ఫాగింగ్ కూడా చేయటం లేదన్నారు. ఒక వైపు గుంటూరు నగరంలో కలుషిత నీరు తాగి ప్రజల ప్రాణాలు కోల్పతుంటే మున్సిపాలిటీ పరిధిలో అధికారులు , పాలకులు ఉదాసీనత వీడి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జయచంద్ర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మదనపల్లి జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: తంబళ్ళపల్లి, జనసేన–టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన తంబళ్ళపల్లి జనసేన–తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి జై చంద్రరెడ్డిని మదనపల్లి జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు, జనసేన చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి, నా సేనకు నా వంతు కమిటీ మెంబర్ శ్రీమతి దారం అనిత, మదనపల్లి సీనియర్ నాయకులు దారం హరిప్రసాద్, జనసేన మదనపల్లి పట్టణ అధ్యక్షులు నాయిని జగదీష్ బాబు, మదనపల్లి జనసేన నాయకులు కుప్పాల శంకర, అశ్వత్, ధరణి, సోను, హర్ష, శ్రీనాథ్, తక్కోళ్ల శివ, గణేష్, అశోక్, నవాజ్, శేఖర, బహదుర్, మహిళా నాయకులు శ్రీమతి మల్లికా శ్రీమతి రూప తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ తంబాలపల్లి నియోజకవర్గంలో జనసేన క్యాడర్ తమకు చాలా బాగా సహకరిస్తుందని ప్రతి మండలం పర్యటిస్తున్నప్పుడు పెద్ద సంఖ్యలో వచ్చి తమతోపాటు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు.




## లక్కింశెట్టి చిన్మయుడు కుటుంబాన్ని పరామర్శించిన బొంతు



శతఘ్ని న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు నియోజకవర్గం, రాజోలు మండలం, శివకోటి గ్రామంలో లక్కింశెట్టి చిన్మయుడు (నానాజీ) కాలం చేయడంతో వారి కుటుంబ సభ్యులను రాజోలు జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, గుడాల వెంకటేశ్వరరావు, అడబాల సిరి తదితరులు పరామర్శించడం జరిగింది.

## శంఖారావం సభను విజయవంతం చేయండి: జనసేన-టిడిపి నాయకులు



శతఘ్ని న్యూస్: గంగాధర్ నెల్లూరు, శంఖారావం సభను విజయవంతం చేయాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఆర్ పురం మండలం క్షీరసముద్రం వద్ద నారా లోకేష్ శంఖారావం సభ స్థలాన్ని జనసేన టిడిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 10వ తేదీన ఎన్నికల శంఖారావం సభకు టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ వస్తున్నారు కావున గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్న జనసేన నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని శంఖారావం సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే సభ ఏర్పాటు స్థలాలను చుట్టూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ జన్మదిన వార్షికోత్సవంలో పాల్గొన్న డి ఎం ఆర్ శేఖర్



శతఘ్ని న్యూస్: అమలాపురం: కల్వకొలను వీధి శ్రీ కనకదుర్గ అమ్మవారి జన్మదిన వార్షికోత్సవం సందర్భంగా పూజాది కార్యక్రమంలో జనసేన నాయకులు డి ఎం ఆర్ శేఖర్ దంపతులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 03 మార్చి 2024







## జనసైనికుల జోలికి వస్తే సహించేది లేదు

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి నియోజకవర్గం: వెంకటాచలం మండలం, సర్వేపల్లి గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఐదు మండలాల్లో సచివాలయాలు, వైసీపీ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, చివరికి పోలీస్ స్టేషన్లు కూడా వైసిపి అడ్డాల్లాగా మారిపోయినటువంటి పరిస్థితి. నిన్నటి రోజు మా పార్టీ కార్యకర్త తోటపల్లిగూడూరు మండలంలో పోస్టర్ మీద రెడ్ మార్కు పడిందని చెప్పి మధ్యాహ్నం మూడు గంటల నుంచి తీసుకెళ్లి రాత్రి పదిన్నర వరకు పోలీస్ స్టేషన్ లో పెట్టడం ఎంతవరకు సమంజసం. మా కార్యకర్త ఏమైనా ఖూనీ చేశాడా లేదా ఏమైనా దొంగతనం చేశాడా, మానభంగం ఏమైనా చేశాడా ఏం చేస్తే తీసుకెళ్లి స్టేషన్ లో పెట్టారు. మేము 20 నుంచి 30 మంది కార్యకర్తలు వెళ్లి పోలీస్ స్టేషన్ వద్ద కూర్చుంటే రాత్రి 10:30 వరకు పంపించకుండా మా కార్యకర్త ఒక్కడినే పెట్టి వైసిపి గుండాలను స్టేషన్ లోపలి కూర్చోబెట్టి పంచాయతీలు చేస్తారా. ప్రజాస్వామ్యం ఇంకా బతికే ఉందా రాబోయేది జనసేన, తెలుగుదేశం ఉమ్మడి ప్రజా ప్రభుత్వం. ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో మీలాగా రౌడీ రాజకీయాలకు పాల్పడం, మీలాగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడం ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి గారిని ఒక్కటే కోరుతున్నా మీరు మీకు అధికారం ఉంది కదా అని చెప్పి జనసైనికులపై జనసేన నాయకులపై ఒత్తిడి తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో పెట్టి బెదిరింపులకి దిగుతా ఉంటే మేమైతే చూస్తా ఊరుకోం. రేపు జరగబోయే ఎన్నికల్లో ఈ సర్వేపల్లి నియోజకవర్గంలో కాకానికి డిపాజిట్లు కూడా లేకుండా ఓడించి ఇంటికి పంపిస్తాం. ఏదైతే అక్రమాలకు పాల్పడుతున్న మీ కార్యకర్తలు అందరిని కూడా నేను ఒకటే తెలియజేస్తా ఉన్న ఏ రాజకీయ పార్టీ కూడా ఐదు సంవత్సరాలు కాల పరిమితి ఈ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోండి. ఏదైనా ఉంటే అభివృద్ధి వైపు అడుగులు వేయండి తప్ప కక్ష సాధింపు చర్యలు చేసి బ్రిటిష్ వారి పరిపాలన తీసుకురావద్దు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని స్థానికులు పినిశెట్టి మల్లికార్జున్ మండల కార్యదర్శి శ్రీహరి ముతుకూరు మండల సీనియర్ నాయకులు రహీం అక్బర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన, టీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గం: జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత శనివారం మహిళలతో మాటామంతి 42వ రోజు కార్యక్రమంలో భాగంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 50వ డివిజన్ ఇందిరా నగర్ లో పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై డివిజన్ సమస్యలను తెలుసుకొని జనసేన టీడీపీలకు ఓటు వేయాలని కోరారు. ఆమె మాట్లాడుతూ జగన్ రెడ్డి పరిపాలనలో అరాచకాలు, అక్రమాలు పెరిగిపోయాయని రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలు ఘోరాల వల్ల విదేశీ పెట్టుబడులు రాష్టానికి రాకా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కరువయ్యాయి రాష్ట్ర తలసరి ఆదాయం తగ్గుతుందని అందువల్ల అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే రాక్షస వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడి జనసేన టీడీపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందాం. రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమం వైపు పయాణించేలా చూద్దాం అని ఉమ్మడి మేనిఫెస్టోలో ముఖ్యమైన అంశాలను మహిళలకు వివరించారు. వీటితోపాటు స్థానిక డివిజన్ లో మురుగు కాలువల సమస్య మంచినీటి సమస్య దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో వీరమహిళలు జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.




## చర్మ కార్మికులతో టీ విత్ డాక్టర్ బాబు



శతఘ్ని న్యూస్: రాజోలు నియోజకవర్గం: రాజోలు మండలం తాటిపాకలో చర్మ కార్మికులను కలిసి వారు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు డాక్టర్ రమేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు తాటిపాక సెంటర్లో ముఖాముఖి చర్చ జరిపి జనసేన పార్టీ సింబల్ అయిన గాజు గ్లాస్ తో టీ ఇచ్చి వారితో సుదీర్ఘంగా మాట్లాడటం జరిగింది. చర్మ కార్మికులు వారి ప్రధాన సమస్యలను తెలియజేశారు. చర్మకార్మికులకు షాప్ లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహాయం చేయాలని వృత్తి పనిముట్ల కల్పన చర్మకార్మికులకు లోన్లు కల్పించడం మొదలైన సమస్యలు తెలియచేసారు. డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ రాబోయే జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వం ధ్రుష్టికి చర్మకార్మికుల సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు గోదావరి జోన్ కోకన్వీనర్ పినిశెట్టి బుజ్జి, జిల్లా కార్యదర్శి గుండా బత్తుల తాతాజీ, సఖినేటిపల్లి మండల అధ్యక్షులు గుబ్బల పని కుమార్, మామిడికుదురు మండల అధ్యక్షులుదొడ్డా జయరాం, రాజోలు మండల ఉపాధ్యక్షులు ఉల్లంపర్తి దర్శనం, జనసేన నాయకులు గొల్లమందల పూర్ణభాస్కర్, రావూరి నాగు, గ్రామ శాఖ అధ్యక్షులు పెచ్చెటి అర్జున్ , జనసేన నాయకులు ఉండపల్లి అంజి, శెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ దార్ల లక్ష్మీ కుమారి, జక్కంపూడి శ్రీదేవి, పెనుమాల మహాలక్ష్మి, మెడిచర్ల సత్య, జనసేన నాయకులు పోతకాశీ, కట్నా రాజు, బొమ్మిడి మహేష్, సుధ మోహన్ రంగ, కటికిరెడ్డి బుజ్జి, రుద్ర శ్రీను, సారిక అన్నవరం, తటికాయల బాబులు, రాపాక మహేష్, మామిడికుదురు గ్రామశాఖ అధ్యక్షులు ఇంటి మహేంద్ర, కత్రినిపాడు నాగేంద్ర, సర్కిల్ అబ్బాస్, కొల్లాటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెజ్జు సత్యకు మనోధైర్యాన్నిచ్చిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పోలవరం నియోజకవర్గం, టీ నర్సాపురం మండలం, బండివారిగూడెం గ్రామంలో వెజ్జు సత్య (ఎన్నారై) తండ్రి వెజ్జు గోపాలరావు అనారోగ్యం కారణంగా స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి గారు పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చిర్రి బాలరాజు గారు. బండివారిగూడెం చేరుకొని సత్య (ఎన్నారై)కి మనోధైర్యాన్ని ఇచ్చి వారితండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 03 మార్చి 2024




## పొత్తుని గెలిపిద్దాం- రాష్ట్రాన్ని కాపాడుకుందాం: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం: మల్లవరంలో మంచినీళ్లు పట్టుకునేందుకు వచ్చిన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాణావత్ సామునిబాయ్ ని వైసీపీ నేత ట్రాక్టర్ తో ఢీ కొట్టి చంపటం అమానుషమని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ఎలాంటి క్రిమినల్స్ చేతిలో పెట్టారో ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. శనివారం 22 వ డివిజన్ పరిధిలోని శ్రీనివాసరావుతోట, వడ్డెర గూడెం, కార్మికుల కాలనీలో పొత్తుని గెలిపిద్దాం – రాష్ట్రాన్ని కాపాడుకుందాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అరాచకాల గురించి, విధ్వంసమైన వ్యవస్థల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ మాట్లాడితే నా యస్సిలు అంటూ ముఖ్యమంత్రి నయవంచక ప్రేమను ఒలకపోస్తున్నారని దుయ్యబట్టారు. ఎస్సి ఎస్టీల ప్రాణాలకు వైసీపీ ప్రభుత్వంలో భద్రత లేదన్నారు. జగన్ రెడ్డి చిరునవ్వు వెనుక కనిపించని శాడిజం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి క్రిమినాలిటీని భరించలేక కన్న తల్లే అతన్ని విడిచి వెళ్లిపోయిందన్నారు. అధికారం కోసం బాబాయ్ ని చంపించినోడికి, ఆస్తి కోసం సొంత చెల్లిని తరిమేసినోడికి పేదల మీద ప్రేమ ఉంటుందనుకోవటం మన భ్రమ అన్నారు. ఒకవైపు రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తూనే మరోవైపు సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాడని మండిపడ్డారు. లక్షల కోట్ల అప్పు తెచ్చి కొంత పేదలకిచ్చి మిగతావి వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల్లో నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు, పోరాట పటిమ ఉన్న యువ నాయకుడు పవన్ కల్యాణ్ ల నాయకత్వం రాష్ట్రానికి అవసరమన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన టీడీపీ నాయకులు సయ్యద్ షర్ఫుద్దీన్, షేక్ నాగూర్, ఆదాం, మిద్దె నాగరాజు, కోలా మల్లి, కొలసాని బాలకృష్ణ, నందూరి స్వామి, పోతురాజు, పగిడిపోగు రమేష్, చింతకాయల సాయి, రాసంశెట్టి బుజ్జి, వడ్డె సుబ్బారావు, సాధిక్, ఉదయ్ చంద్ర, షేక్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జోగయ్య లాంటి నీతి మాలిన నాయకులు కాపు కులంలో ఉన్నంతసేపు కాపు కులం బాగుపడదు



శతఘ్ని న్యూస్: అంతపురం: హరిరామ జోగయ్య మీలాంటి కొంతమంది నీతి మాలిన సంకరజాతి నాయకులు కాపు కులంలో ఉన్నంతసేపు కాపు కులం బాగుపడదు అని అంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాపు సంఘం నడపడానికి జనసేన పార్టీలో చేరి కొంతమంది జనసేన నాయకులను, కార్యకర్తలు ప్రభావితం చేసి కాపు సంక్షేమ సీన స్థాపించి ఏం సాధించావు? జనసేన పార్టీకి ద్రోహం చేశావు? నీ వ్యక్తిగత స్వార్థ రాజకీయ స్వప్రయోజనాల కోసమో, లేదంటే మీ కుమారుడికి జనసేన టికెట్ ఇప్పించుకోవడం కోసమో తప్పుడు సర్వేల పేరుతో 62 నియోజకవర్గాల్లో కొంతమంది జనసేన నాయకుల పేర్లు ప్రకటించి వారికి లేనిపోని ఆశలు రేకెత్తే విధంగా రెచ్చగొట్టినావు. బహిరంగ లేఖలు రాస్తూ జనసేన నాయకులను, కార్యకర్తలను క్రమ పద్ధతిలో జనసేన – టిడిపి పొత్తులో భాగంగా జనసేనకు కనీసం 62 సీట్లు కావాలి అని విషపు రాతలు రాస్తూ, విష ప్రచారం చేస్తూ జనసేన శ్రేణుల్ని, కాపు కులాన్ని రెచ్చగొడుతూ వచ్చావు? కానీ నీలాంటి ఊసరవెల్లి నైజమున్న సంకరజాతి పుత్రులు ఉంటారని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పసిగట్టినప్పటికీ పెద్దలనే గౌరవంతో మౌనంగా ఉండి పోయారు. హరి రామ జోగయ్య గారు మీకు దమ్ము ధైర్యం ఉంటే? మీరు పుట్టింది "కాపు డ్రాప్స్" కే అయితే? మీ కుమారుడు వైసీపీలో చేరాడు కదా? ఇప్పుడు రాయండి బహిరంగ లేఖలు!! 2019 ఎన్నికల ముందర వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి సంవత్సరం కాపు కార్పొరేషన్ కు 2000 కోట్లు ఇస్తానన్నాడు? ఐదేళ్ల కాలం గడిచిపోయింది కనీసం ఒక రూపాయి కూడా కేటాయించలేదు అడగండి? మీరు కాపు కులోదారకుడు కదా? వైసీపీలో కాపులకు కనీసం 50 సీట్లు కేటాయించాలని చొక్కా పట్టుకుని నిలదీయండి? వైసిపి పార్టీ గెలిస్తే రెండు సంవత్సరాలు కాపులకు ముఖ్యమంత్రి పదవిలో పవర్ షేరింగ్ ఇవ్వమనండి? కేంద్రం కేటాయించిన ఓబీసీ కోటాలో కనీసం 5% కాపులకు రిజర్వేషన్ కల్పించాలని అడగండి? ఐదేళ్లుగా కాలయాపన చేశాడు ఓబీసీ కోటాలో రిజర్వేషన్ ఏ కులానికి కేటాయించకుండా? ఓబిసి కోటాని అపహాస్యం పాలు చేశాడు?. కాపు కులస్తులారా!! వివిధ కులాలకు చెందిన ప్రజలారా ఆలోచించండి రోజుకు రెండు కోట్లు సంపాదించే శక్తి సామర్థ్యాలు ఉన్న వ్యక్తి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు హాయిగా ఉండకుండా? తన వంతు బాధ్యతగా సంఘానికి మంచి చేయాలని ఉన్నత ఆశయాలతో జనసేన పార్టీని స్థాపించారు? తన వ్యక్తిగత స్వార్థ ప్రయోజన కోసం ఏ పదవిని ఆశించకుండా తన సంపాదించిన సంపదను దేశంలో విపత్తులు వచ్చిన ప్రతి సందర్భంలోనూ, కౌలు రైతులు లాంటి వారికి కష్టాలు వచ్చిన సమయంలో దానధర్మాలు చేస్తూ నిస్వార్థంగా ఏమీ ఆశపించకుండా దేశ, రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉన్నత ఆశయంతో దృడసంకల్పంతో నిస్వార్థంగా సేవ చేస్తున్న నాయకుడు. మనం చూసాం వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎన్ని విధ్వంసాలు? ఎన్ని దుర్మార్గాలు? ఎన్ని దురాగతాలు చేశారో? ఒక మారు ఆలోచించండి? వ్యతిరేకత ఓటు చీలి విడిగా పోటీకి వెళ్తే!! వైసిపి పార్టీ మరొక మారు అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వ నాశనం అయిపోతుంది!! అందుకోసమే తెలుగుదేశం పార్టీతో పొత్తు వెళ్తున్నానని నిజాయితీగా నిష్పక్షపాతంగా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నారు! ఇప్పటికైనా అర్థం చేసుకోండి భావితరాల భవిష్యత్తు కోసం జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పడుతున్న తపనను గుర్తెరిగి జనసేన – టిడిపి కూటమిని ఆశీర్వదించండి? పవన్ కళ్యాణ్ గారు లాంటి వ్యక్తులు కాపు కులంలో పుట్టడం కాపు కులం చేసుకున్న గొప్ప వరం!! ఇంకా కొంతమంది నీతిమాలిన జాతి లేని సంకర పుత్రులు కాపు కులంలో ఉన్నారు వీరి మాయమాటలు నమ్మి మీ భావితరాల భవిష్యత్తుని మీ చేతురాల మీరే నాశనం చేసుకోకండి? జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు జనసేన పార్టీని స్థాపించింది సంఘ ప్రయోజనాల కోసం! కేవలం కుల ప్రయోజనాల కోసం కాదని తెలుసుకోండి!! సంఘం బాగుపడడం అంటే!! సంఘంలో ఉన్నటువంటి అన్ని కులాలు, మతాలు బాగుపడాలి! కేవలం ఒక కులం బాగుపడితే సంఘం బాగుపడినట్లు కాదు!! అని గ్రహించండి. ఇప్పటికైనా మించి పోయింది లేదు అన్ని మతాలకు,కులాలకు చెందిన ప్రజలారా వాస్తవాలు గ్రహించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి మీ భావితరాల భవిష్యత్తు కోసం అని కుంటిమద్ది జయరాం రెడ్డి పేర్కొన్నారు.

